

మహిళలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

# కాంగ్రెస్‌ను నమ్మితే చీకట్లే..

- శ్రీధర్‌బాబు ప్రజలను ఏనాడూ పట్టించుకోలే..
- బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు మేలు
- మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం

కాళేశ్వరం/ మహదేవపూర్, నవంబర్ 17 : కాంగ్రెస్‌ను నమ్మితే ప్రజలకు చీకట్లే మిగులుతాయని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మహదేవపూర్ మండలం అన్నారం, నగేపల్లి, మద్దులపల్లి, కుంట్లం, పల్గుల, బ్రాహ్మణపల్లి, రాపల్లి కోట, ఎన్కపల్లి, కిష్టరావుపేట, పెద్దంపేట గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన ప్రజలు మధుకు బ్రహ్మరథం పట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్‌బాబు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజా సమస్యలపై ఆయన ఏనాడూ పట్టించుకోలేదని ఆరోపించారు. శ్రీధర్‌బాబు కుటుంబం 40 యేండ్లు అధికారంలో ఉండి మంథనిలో చేయని అభివృద్ధిని 2014లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగేండ్లలోనే చేసి చూపించామన్నారు. అనేక వంతెనలు నిర్మించినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతున్నదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ 5 హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలు, రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ మాయ మాటలను ప్రజలు నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు చూపించి బిల్లులు కూడా తీసుకున్నట్టు ఉంది.. కానీ ఏ ఒక్క మండలంలో ఇల్లు కనిపించడంలేదన్నారు. అన్నారం బరాజ్‌కు నీటి ప్రవాహం వచ్చినప్పుడు పరివాహక గ్రామాల్లోని పొలాల్లోకి వరద నీరు వస్తున్నందున సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి గోదావరికి కరకట్ట నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పుట్ట లింగమ్మ ట్రస్టు తరపున హైదరాబాద్‌లో చదువుకునే మీ పిల్లలకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తానని భరోసా ఇచ్చారు. మీరు నమ్మిన కాంగ్రెస్ నాయకులు ఆస్తులు కూడబెట్టుకొని అమెరికాలో రాజభోగాలు అనుభవిస్తున్నారని, కానీ, మీరు మాత్రం ఇంకా పూరి గుడిసెల్లోనే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గృహలక్ష్మితో పాటు తన వంతు సాయం అందిస్తానన్నారు. అలాగే ప్రతి సంవత్సరం మంథనితో పాటు కాటారంలో సాముహిక వివాహాలు చేయిస్తానని తెలిపారు. ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్రు నాగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు గీత, మహిళా మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, ఉపాధ్యక్షుడు కొండగొర్ల సంతోష్, కాళేశ్వర ఆలయ ధర్మకర్త దేవేందర్, ఆలయ మాజీ చైర్మన్ పోత వెంకటస్వామి, యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్, కాళేశ్వరం, పలుగుల, చంద్రుపల్లి, మహదేవపూర్ సర్పంచులు వసంత, లస్మయ్య, సురేందర్, శ్రీపతిబాపు, అన్నారం మాజీ సర్పంచ్ పానెం రాజబాపు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్కారి ప్రకాశ్, తడకల రమేశ్, శ్రీహరి, కేశవ్, పట్టణ అధ్యక్షుడు రాకేశ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు చిలుక సునీత, మాజీ మహిళా మండల అధ్యక్షురాలు అన్నమనేని అరుణ, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, పవన్, నాయకులు మంచినీల్ల శ్రీనివాస, మోహన్‌రెడ్డి, మనోహర్, పోటు శ్రావణ్‌రెడ్డి, కావేరి శేఖర్, బర్ల కుమార్, మానెం వెంకటేష్ పాల్గొన్నారు.

# కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన వర్కింగ్ ప్రెసిడెంట్**

ములుగు, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ) : మంత్రి కేటీఆర్ సమక్షంలో ములుగుకు చెందిన ఏలిమి సంతోష్‌యాదవ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలని మంత్రి కేటీఆర్ సూచించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మినర్సింహారావు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ డోలి రమేశ్, నాయకులు గడ్డమీది భాస్కర్, బైకాని ఓదేలు, వెంకటస్వామి, కాకి పురుషోత్తం, గోపాల్‌రావు, జిట్ట ఈశ్వర్, చంటి, లక్ష్మణ్‌స్వామి, అల్లం రాజశేఖర్ ఉన్నారు.



మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సంతోష్‌యాదవ్, చిత్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

# తెలంగాణకు కేసీఆరే శ్రీరామ రక్ష

- కాంగ్రెస్‌ని నమ్మితే అభివృద్ధి కనుమరుగే
- చెప్పేటోళ్లను కాదు చేసేటోళ్లను ఆశీర్వదించండి
- 60 ఏండ్ల గోసను పదేండ్లలో పరిష్కరించింది బీఆర్ఎస్సే..
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర, ఎంపీ దయాకర్, ఎమ్మెల్సీ సారయ్య
- టేకుమట్లలో ప్రజా ఆశీర్వాద యాత్ర



ఎమ్మెల్యే గండ్రకు కోలాటాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

టేకుమట్ల, నవంబర్ 17 : అధికారం కోసం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇస్తున్న కాంగ్రెస్‌ను నమ్మితే రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగవుతుందని, తెలంగాణకు కేసీఆరే శ్రీరామ రక్ష అని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వాగు అవతలి గ్రామాలైన మందలోరిపల్లి, దుబ్యాల, ఎంపేడు, వెల్లంపల్లి,కుందనపల్లి, బండపల్లి, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, రాఘవారెడ్డి పేటలో ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామ కూడళ్ల వద్ద మాట్లాడారు. 60 ఏండ్లు గోస పడిన తెలంగాణను సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడిపిస్తూ శ్రీ రామరక్షగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్రానికో విధంగా హామీలు ఇస్తూ గెలువంగనే విస్మరిస్తుండడంతో ప్రజలు గోస పడుతున్నారన్నారు. ఇందుకు ఉదాహరణ కర్ణాటక రాష్ట్రమే అన్నారు. అక్కడి ప్రజలకు జరిగిన మోసాన్ని సెల్ ఫోన్ ద్వారా ప్రజలకు వినిపించారు. గెలువక ముందే 3 గంటల కరెంట్ చాలు, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుకోవాలని చెపుతున్నారంటే వ్యవసాయం మీద వారికి ఎంతో అవగాహన ఏందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్‌పై మాట్లాడిన మాటలను ప్రజలకు వినిపించారు. ఎవరు ఎన్ని చెప్పినా వినుర్రి కానీ ఎవరి వల్ల మనకు లాభం జరుగుద్దో, ఎవరు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారో గుర్తించి ఓట్లు గుద్దాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాల్లో పనులు చేశానన్నారు. రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, జనవరి నుంచి అమలు చేయనున్న బీఆర్ఎస్ మ్యానిపెస్టోని ప్రజలకు వివరించారు. అలాగే కరీనంగర్ నుంచి ఎంపేడు- భూర్నపల్లి (చలివాగుపై వంతెన నిర్మాణం చేపట్టి) మీదుగా భూపాలపల్లి నూతన రోడ్డు మార్గం వేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ కూర సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్, కొలిపాక రాజయ్య, సంగి రవి, ఉమేందర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి, రామారావు, మహిపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అది రఘు, సరోత్తంరెడ్డి, బండ నరేందర్‌రెడ్డి, సంపత్‌రావు, గందం సారయ్య, పెరుమాండ్ల మొగిలి, నల్ల సునీతారెడ్డి, సధాకర్, రవి, తిరుపతి, మహేందర్, నేరెళ్ల రామకృష్ణ, శ్రీను, మహేశ్, కుమార్, రాజు, విఘ్నేశ్, అనిల్ పాల్గొన్నారు.



ప్రజలను పలకరిస్తు ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే గండ్ర

# సీతక్కది ప్రచార ఆర్భాటమే..

- కాంగ్రెస్ గెలుస్తుందన్న గ్యారెంటీ లేదు
- గిరిజనేతరులకు పట్టాలు ఇప్పించేది బీఆర్ఎస్సే..
- లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలు
- కొత్తగూడ, ఓటాయి ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యవతి రాథోడ్

కొత్తగూడ, నవంబర్ 17: ఎమ్మెల్యే సీతక్క ప్రచార ఆర్భాటం తప్ప ములుగుకు చేసిందేమీ లేదని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండలం గుడి తండా, తిమ్మాపురం, గుండంపల్లి, మోకాళ్లపల్లి, ఎంచగూడెం, సాధిరెడ్డిపల్లి, పొగుళ్లపల్లి గ్రామాల్లో ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతితో కలిసి మంత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో ఓట్లు అడుగుతున్నారని, ఆ పార్టీ గెలుస్తుందనే గ్యారంటీనే లేదన్నారు. ఒకవేళ వారు గెలిచినా కలిసుంటారనే నమ్మకం గానీ, సీఎం అభ్యర్థి ఎవరనే గ్యారంటీ లేదన్నారు. ఎన్నికల్లో నాగజ్యోతి విజయం సాధించగానే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి జలాలను తెప్పించి గంగారం, కొత్తగూడ మండలాలను సస్యశ్యామలం చేస్తానన్నారు. కేవలం మూడు గంటల్లో ఎకరం భూమి పారుతుందని టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 24గంటల కరెంట్ కావాలా? మూడు గంటల కరెంట్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించి ములుగులో అభివృద్ధి బాటలు వేయాలని సూచించారు. నాగజ్యోతి మాట్లాడుతూ 20 ఏళ్లు రాజకీయంలో ఉన్న సీతక్క తన అత్తగారి ఊరైన మొండ్రాయిగూడెంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని సవాల్ విసిరారు. ప్రచారంలో టీఎస్ రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దివంగత మంత్రి చందూలాల్ తనయుడు అజ్మీరా ధరం సింగ్, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు పాల్గొన్నారు.




కొత్తగూడ మండలంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి


